# పెద్దమ్మతల్లి దేవాలయ వార్షికోత్సవ వేడుకకు హాజరైన ఎంఎల్ఏ



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల పరిధిలోని చెల్పూర్ గ్రామంలో శనివారం రోజున శ్రీ పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే సత్తన్న

తరువాయి 4లో


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 20 మే, 2024 | పేజీలు : 04


### శాయంపేట ప్రెస్‌క్లబ్‌ను

# ప్రారంభించిన ఎంఎల్ఏ

**ప్రజాపక్షం/శాయంపేట :** హన్మకొండ జిల్లా శాయంపేట మండల నూతన ప్రెస్‌క్లబ్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం ప్రారంభించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల ప్రెస్‌క్లబ్ కార్యవర్గాన్ని అభినందించారు. శాయంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కాళేశ్వరం నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు, కార్యవర్గ సభ్యులు గుంటి విద్యాసాగర్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామ్‌చందర్, దుర్గా ప్రసాద్, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండం రవిందర్ రెడ్డి, కంకనాల సంతోష్, వేణు మాధవ రావు, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం జిల్లా సహాయ కార్యదర్శి గన్ను సంతోష్, కార్యవర్గ సభ్యులు ముదిగిరి ఓదెలు, శాయంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




### మల్లూరు శ్రీ హేమాచలుడి

# బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలంలో ప్రముఖ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం లో ఆదివారం నుండి అనగా 1952024 నుండి 2852024 వరకు బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులలో మొదటి రోజు 1952024 రోజుఉదయం 9 గంటలకు విష్వక్సేన పూజా ఉత్సవంగా స్తపనం తిరుమంజనం జరిగింది. సాయంత్రం 6 గం॥ అంకురార్పణ నిర్వహించిన బడును అని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.

# శివాని విద్యార్థుల విశ్వరూపం



వివరాలు మెయిన్‌లో...

### సుందరయ్య జీవితం

# స్ఫూర్తిదాయకం




**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** కామ్రేడ్ సుందరయ్య జీవితం స్ఫూర్తిదాయకమని సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని వరంగల్ ఉర్సు గుట్ట వద్ద గల సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయం రామసరేందర్ భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య బాల్యం నుండే క్రమశిక్షణ, దేశ భక్తి కలిగి ఉన్నాడన్నారు. చిన్నతనంలోనే కుల వివక్షకు వ్యతిరేకంగా మంచినీళ్ల కోసం పోరాడారని, సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారని తెలిపారు. గాంధీజీ పిలుపు నందుకోని స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి ఆకర్షితులై సమాజంలో దోపిడి పోవాలని సమ సమాజం రావాలని ఆశించి దాని కోసం కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించి, దక్షిణ భారత దేశంలో ఉద్యమానికి ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. సమాజంలో కమ్యూనిస్టులు కాకుండా

తరువాయి 4లో

# సుందరయ్య జీవితం ఆదర్శనీయం



**ప్రజాపక్షం–జనగామ ప్రతినిధి:** సుందరయ్య జీవితం ఆదర్శనీయమని జిల్లా జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి ఆదివారం జనగామ జిల్లా వ్యాప్తంగా జరిగింది. సిపిఎం పార్టీ శ్రేణులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించాయి. జిల్లా పార్టీ కార్యాలయం, ఏసిరెడ్డి నగర్, స్టేషన్‌ఘనపూర్, బచ్చన్నపేట, పాలకుర్తి, రఘునాథపల్లి మండల కేంద్రాల్లో సుందరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమమంలో పాల్గొనడంతో పాటు దక్షణ భారత దేశంతో కమ్యూనిస్టు పార్టీకి జీవం పోశాడన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, రమేష్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు. జనగామ పట్టణంతో పాటు వివిధ మండలాల్లోనూ సుందరయ్య వర్ధంతి వేడుకులు జరిగాయి.

## మండలంలో 2146 ఎంఎల్‌సి ఓట్లు

**ప్రజాపక్షం/నెక్కొండః** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో ఎంఎల్‌సి ఓట్లు 2146 నమోదయినట్లు రెవెన్యూ వర్గాలు తెలిపాయి. మండలంలో రెండు పోలింగ్‌స్టేషన్‌లో 144, 145 ఎన్నికల అధికారులు గుర్తించారు. 144 పోలింగ్‌స్టేషన్‌లో 773 పురుషులు, 355 మంది స్త్రీలు , మొత్తం 1128 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా పోలింగ్ నెంబర్ 145లో పురుషులు 724, స్త్రీలు 294 మంది మొత్తం 1018 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు. రెండు పోలింగ్‌ల బూత్‌లలో 1497 పురుషులు, అలాగే 649 మంది స్త్రీలు మొత్తం 2146 ఎంఎల్‌సి పట్టభద్రుల ఓటర్లు వారి ఓటు హక్కును ఈ నెల 27న ఎంఎల్‌సి పట్టభద్రుల ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

## పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఆదర్శించాలి



**ప్రజాపక్షం/నర్సంపేట:** ఈనెల 27న జరిగే వరంగల్‌ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రాకేష్‌రెడ్డిని ఆదరించాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని పలు వార్డులో గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పట్టణ ఎంఎల్‌సి ఎన్నికల ఇన్‌చార్జ్ గోనె యువరాజు, కస్లర్ బాద్యులు బండి రమేష్, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, బీరం నాగిరెడ్డి, దేవోజు హేమంత్, పోతరాజు బాబు, బొల్లపల్లి కమల్, శ్రీశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్‌తో తీన్మార్ మల్లన్న మార్నింగ్ వాక్



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ పబ్లిక్ గార్డెన్, వరంగల్‌లోని కేయూ గ్రౌండ్‌లో ఆదివారం మార్నింగ్ వాకర్స్‌ను గ్రాడ్యుయేట్‌తో కలిసి ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో 56వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ హరిబాబు, డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

## హక్కుల ఉల్లంఘన జరిగిన వెంటనే స్పందించాలి




**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన వెంటనే సభ్యులు స్పందించాలని ఎన్‌హెచ్ ఆర్‌సీ, డబ్ల్యూఈఓ నేషనల్ ఛైర్మన్ మహ్మద్ మొయినుద్దీన్ అన్నారు. ఆదివారం మీనాక్షి ఫంక్షన్ హాలులో జరిగిన సమావేశంలో మన సంస్థ ఐడీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మహ్మద్ మొయినుద్దీన్ మాట్లాడుతూ.. మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన వెంటనే సభ్యులు సత్వరమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కాసగాని వేణుగౌడ్, కోశాధికారి విలాసాగరం త్రివిక్రమ్‌గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు సంపెట సుధాకర్, రెండు రాష్ట్రాల ఇన్‌ఛార్జులు గురూజీ, సింగపూర్ శ్రీను, సెక్రటరీ కుమ్మరి సంపత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాతకట్ల రవి, మహిళా వింగ్ వైస్ ప్రెసిడెంట్ కల్యాణి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ సంధ్యారాణి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గనిపాక కుమార్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు విన్నకోట గోవర్ధన్, ములుగు జిల్లా అధ్యక్షుడు మనోజ్‌కుమార్, సభ్యులు ఖాదర్‌పాషా, మల్యాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేరిణి నృత్య ప్రదర్శనలో ప్రతిభ చూపిన బాలిక



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని బండనాగారం గ్రామానికి చెందిన ఇజ్జగిరి రమేష్, మంజుల దంపతుల కూతురు ఇజ్జగిరి దీక్షిత (14) మండల కేంద్రంలో గల శ్రీరామకృష్ణ విద్యాలయంలో 8వ తరగతి చదువుతుంది. చదువులో బాగా రాణించే దీక్షితకు నృత్యం అంటే ఇష్టం ఆ ఇష్టాన్ని గుర్తించిన తల్లిదండ్రులు తనని జనగామలో గల పేరిని నృత్య గురువు సంతోష్ దగ్గర శిక్షణ ఇప్పించడం జరుగుతుంది. పాఠశాలలో చాలాసార్లు నృత్యాన్ని ప్రదర్శించిన దీక్షత శనివారం ఉప్పల్‌లో గల శిల్పకళా వేదికలో శ్రీచంద్రకళ నిలయం వారి సారథ్యంలో ఏర్పాటుచేసిన నృత్యాంజలి అనే ప్రదర్శనలో పాల్గొని తన నృత్య ప్రతిభా ప్రదర్శన చేసి అందరి మన్ననలు పొంది బహుమతి గెలుచుకోవడం జరిగింది. దీక్షిత తన తల్లిదండ్రులకు, గురువుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

## 100 సంవత్సరాలు పూర్తి ఆగమ్మకు సన్మానం



**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట పట్టణంలోని శివాజిరోడ్డులోని వేముల ఆగమ్మ 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వేముల ఆగమ్మను నర్సంపేట మున్సిపాలిటి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సాంబయ్య, మనమండ్లు శాలువాతో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు వేముల సారంగం, వేముల పరపతి సంఘం కార్యదర్శి వేముల కృష్ణ ప్రసాద్‌గౌడ్, వేముల రాజు, వేముల శ్రీధర్, వేముల కట్టస్వామి, అభినవ్, ఆగమ్మ వారుసులు పాల్గొన్నారు.

## గోసంగి కులసంఘం అధ్యక్షుడిగా కేదారి ఎన్నిక



**ప్రజాపక్షం/వేలేరు:** హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలో ఆదివారం గోసంగికులస్తులు తమ కులకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడుగా మునిగడుప కేదారి, ఉపఅధ్యక్షుడు మూడపు నరేష్, ప్రధబూనకార్యదర్శిగా జూల భద్రయ్య,కోశాధికారి గద్దల పూర్ణచందర్, సంయుక్తకార్యదర్శిగా మునిగడుప సంపత్(సది)తదితరులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో కులసంఘుస్తులు కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోనీ వెంకటేశ్వర పల్లి గ్రామ మాజీ సర్పంచ్ గూబ యాకమ్మ ఎల్లయ్య కూతురు గూబ వసంత (22) ఆత్మహత్య చేసుకొని మరణించగా ఆదివారం వారి పార్థివా దేహానికి మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జీనుగు అనిమిరెడ్డి, జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ అష్రఫ్ పాష, నాగపూరి సోమయ్య, మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి




**ప్రజాపక్షం/నర్సంపేట :** ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర సమర యోధుడు, కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి నర్సంపేట పట్టణ కమిటి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు, కుల వ్యవస్థను నిరసించిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డిలోని రెడ్డి అనే కుల సూచికను తొలగించుకున్నాడన్నారు. సహచరులు పుచ్చలపల్లి సుందరయ్యను కామ్రేడ్ పిఎస్ అని పిలిచేవారన్నారు. సుదరయ్య మార్క్సిస్ట్ పార్టీ నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపారు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడన్నారు. సుందరయ్య భార్య కూడా సిపిఐ(ఎం)లోని ముఖ్య నాయకురాలన్నారు. తెలంగాణ ప్రజల పోరాటం దాని పాఠాలు, విశాలంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశారన్నారు. గొప్ప కమ్యూనిస్టు నాయకుడని కొనియాడారు. పార్లమెంట్ సభ్యులుగా సుధీర్ఘ కాలం పనిచేశారన్నారు. ఆసమయంలో పార్లమెంట్‌కు కూడా సైకిల్‌పై వెళ్లి ఆదర్శ కమ్యూనిస్టు పార్టీ నేతగా మన్ననలు పొందాడన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటి సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, నాయకులు కలకొట అనిల్, జగన్నాథం, కార్తీక్, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, గణిపాక విలియ కేరి, దాసరి నరేష్, తోటకూరి రాజేష్, అంబి రవి, ఎల్లయ్య, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల మెజారిటీతో నీలం మధు గెలుస్తాడు



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి నీలం మధు రెండు లక్షల మెజార్టీతో గెలుస్తారని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధన్సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం రోజు విలేకరులతో మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి పూర్తిగా అమలు చేశారని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి రాష్ట్రంలో అధికారంలో తెచ్చారని, రాహుల్ గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త గ్రామంలలో మెదక్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును గెలుపునకు పనిచేశారని, వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రెండు లక్షల పైగా మెజారిటీతో నీంల మధు గెలుపొందడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మెదక్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

## లక్షల మెజారిటీతో వెంకటరామిరెడ్డి విజయం ఖాయం



ప్రజాపక్షం/నర్సాపూర్: టిఆర్ఎస్ మండల యువజన నాయకుడు ఉప్పలపు శ్రీనివాస్ గుప్తా పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ రెడ్డి లక్షల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని, బిఆర్ఎస్ మండల యువజన నాయకుడు ఉప్పలపు శ్రీనివాస్ గుప్త అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ లక్షల మెజారిటీతో మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలు రైతు బంధు రైతు, రైతు భీమా, 24 గంటల ఉచిత కరెంటు, మిషన్ భగీరథ, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీరు, వృదులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్లు కెసిఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముభారక్, దళిత బంధు, బీసీ బంధు, ఇలాంటి మరెన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని ప్రజలు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## సుందరయ్య స్ఫూర్తితో ఇండ్ల స్థలాలను సాధించుకోవాలి



ప్రజాపక్షం/బచ్చన్నపేట: కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో పేదలు ఇళ్ల స్థలాలు సాధించుకోవాలని సీపీఎం మండల నాయకులు పర్వతం నరసింహులు అన్నారు. ఆదివారం సుందరయ్య 39వ వర్ధంతిని పురస్కరించుకుని భూ సాధన కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య ఫోటోకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆయన కోరుకున్న సమసమాజ స్థాపన దిశగా అందరు నడవాలని ఆయన స్ఫూర్తితో మండలంలో ఇళ్ల స్థలాలు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఈటలను కలిసిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్



ప్రజాపక్షం/బచ్చన్నపేట: వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ మాజీ మంత్రి, మేడ్చల్ మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఆహ్వానం మేరకు ఆదివారం వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా మేడ్చల్ మల్కాజిగిరి స్థానం నుండి గెలువబోతున్నారని ఆకాంక్షిస్తూ ముందుగానే శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించడం జరిగింది. అనంతరం వారు పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. భవిష్యత్తులో కూడా నరేష్ కుమార్ చేసే కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

## పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



ప్రజాపక్షం/నర్సాపూర్ : పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని స్థానిక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఉద్యమ నిర్మాతగా, సిపిఎం పార్టీ అఖిల భారత కార్యదర్శిగా, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచడంలో చాలా కీలక పాత్ర పోషించదన్నారు. పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకుడుగా ఉండి, దేశంలోని అనేక ప్రజా సమస్యలు లేవనెత్తినటువంటి గొప్ప వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. సుందరయ్య పేరు చెబితే ప్రతిపక్ష నాయకులతో సహా, శత్రు వర్గాలు కూడా ఆయనను కొనియాడెటువంటి పరిస్థితి ఆ రోజుల్లో ఉందన్నారు. ఆనాడు నెహ్రూ ఆయనను ప్రస్తావిస్తూ సుందరయ్య ని తీసుకుపోయి సముద్రంలో పడేస్తే సముద్రంలో ఉన్న చేపలను అన్నీ కూడా కమ్యూనిస్టులుగా మార్చేస్తాడని ప్రస్తావించిన పరిస్థితి ఉందన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆయనకు అర్పించేటటువంటి నిజమైన నివాళి ఈ దేశంలో వర్గ పోరాటాన్ని పెద్ద ఎత్తున పెంచడం, ఇవాళ దేశంలో పెట్రేగిపోతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా, కులోన్మాదానికి వ్యతిరేకంగా, ప్రాంతీయ తత్వానికి వ్యతిరేకంగా ఈరోజు ప్రజా ఉద్యమాలకు సిపిఎం పార్టీ అంకితమై పనిచేస్తుందన్నారు. నేటి యువత కూడా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యను ఆదర్శంగా తీసుకుని, ప్రజా జీవితాలకు అంకితం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, పోచయ్య, సొమ్య నాయక్, రమేష్ రెడ్డి, మహేష్, శంకర్, కుమార్ పాల్గొన్నారు.

## పూర్వ జ్ఞాపకాలు.....భవిష్యత్ బంధాలు



ప్రజాపక్షం/పాపన్నపేట: పూర్వ జ్ఞాపకాలు.. భవిష్యత్ బంధాలుగా కొనసాగుతాయని రిటైర్డ్ హెడ్ మాస్టర్ ఆకుల బాలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన పాపన్నపేట లోని ఓ ఫంక్షన్ హాల్లో 2004 05 ఎస్ఎస్సీ బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అప్పటి హెచ్ఎం ఆకుల బాలయ్య మాట్లాడుతూ, మానవీయ విలువలు అంతరించి పోతున్న వేళ, పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు ఆత్మీయ బంధాలు పెంపొందిస్తాయన్నారు. ఈ సందర్భంగా సుమారు 80 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్యాచ్ లో చనిపోయిన శ్రీకాంత్ కు నివాళులు అర్పించారు. పూర్వ విద్యార్థులంతా తమ అనుభవాలను పంచుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభకు పట్టు గొమ్మలని చెప్పారు. అనంతరం అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ టీచర్లు రిటైర్ద్ ఎంఇఓ మోహన్ రాజు జ్ఞానోట, మాధవ రెడ్డి, పద్మశ్రీ, రాజశేకర్ చంద్రహాస్, పూర్వ విద్యార్థులు సురేందర్ సింగ్, విక్రం రాజు, శ్రీరాం దుర్గేష్, వెంకట్, తులసి, సుప్రియ, శిల్ప, తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల మెజారిటీతో వెంకటరామిరెడ్డి గెలుపు



ప్రజాపక్షం/కౌడిపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి, 2 లక్షల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సారా ప్రతాప్ గౌడ్ తెలిపారు. ఆదివారం రోజు మండల కేంద్రంలో సారా ప్రతాప్ గౌడ్, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు లక్షల మెజారిటీతో మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలు రైతు బంధు రైతు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు, మిషన్ భగీరథ, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీరు, వృదులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్లు కెసిఆర్ కిట్టు.కళ్యాణ లక్ష్మీ, షాదీ ముభారక్ ,దళిత బంధు, బీసీ బంధు, ఇలాంటి మరెన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని, ప్రజలు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి




ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, అదేవిధంగా ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన ఎగ్జామ్‌పై వెంటనే స్పష్టత ఇవ్వాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో నీలా దేవి అధ్యక్షతన ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాల్లో అన్ని రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తమ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా రూ. 18వేలు ఇవ్వాలని, ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయం చేసి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండెబోయిన రవిగౌడ్, చంచు మంజుల, నాగమణి, దేవి, సరిత, పాపా, సంధ్య, భాగ్యలక్ష్మి ,చంద్రావతి, రజిత, సుభద్ర, రమణమ్మ, 50 మంది ఆశాలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆరిక సాయం



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: జగదేవ్‌పూర్ మండలంలోని వట్టిపల్లి, బస్వాపూర్ గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఇరువురి కుటుంబాలకు మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. ఆదివారం వట్టిపల్లి, బస్వాపూర్‌లో మృతులు కొమ్మాట లక్ష్మీ , బస్వరాజు యాదగిరిల కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5000ల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం నాయకులు యాదగిరి, బాలనర్సయ్య, నర్సింలు, పాండు, సాయిబాబా, దుర్గయ్య, యాదగిరి, చంద్రయ్య,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేవలం రూ. 1116 కే జీలుగు విత్తనాలు



ప్రజాపక్షం/ కమలాపూర్: భూసారం పెంపొందించే కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ మండలానికి మొదటి విడుతలో 310 క్వింటాళ్ళ జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారి జాలి లక్ష్మారెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. కమలాపూర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... 30 కిలోల బస్తా పూర్తి ధర రూ. 2790 కాగా సబ్సిడీ రూ. 1674 పోగా రూ. 1116 రైతుల చెల్లించాల్సి ఉంటుందన్నారు. జీలుగ విత్తనాలు కావాల్సిన రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్ సమర్పించి సోమవారం నుండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కమలాపూర్ లో గాని, ఆగ్రోస్ అంబాల నుండి తీసుకోవచ్చని తెలిపారు.

## కమ్యూనిస్టు మహానేత సుందరయ్య



ప్రజాపక్షం/జఫర్‌గఢ్: కమ్యూనిస్టు మహానేత పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. ప్రజా నాయకుడు, కష్టజీవుల పెన్నిధి, దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాతలలో ఒకరైన పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి జఫర్‌గఢ్ మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలో పుట్టి దొరల పెత్తనాన్ని వ్యతిరేకించి, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహానేత సుందరయ్య అన్నారు. . ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కాట సుధాకర్, నల్లతీగల శ్రీను, తాటికాయల రేణుక, కాట శ్రీనివాస్, కాట బుచ్చన్న, బొడ్డు సమ్మయ్య, పవన్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం




ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: ములుగు జిల్లాలో పదవ తరగతి, ఇంటర్‌లో మొదటి స్థానం సాధించిన గౌడ విద్యార్థులను కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి గీతా కార్మిక సంఘం సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ పొన్నం సంతోష్ గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య కల్లు గీతా కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు పులి నర్సయ్య గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గౌడ విద్యార్థులు చదువులో ముందుండాలని చదువుతోనే ఎన్నో ఉన్నత స్థాయిలో ఎదగవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లు గీతా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు గుండెబోయిన శ్రీహరిగౌడ్, రావుల రాజేశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవాలయ వార్షికోత్సవ వేడుకకు హాజరైన ఎంఎల్ఎ

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ గ్రామస్తులకు ముదిరాజ్ సోదరులకు, నిర్వహణ కమిటీ సభ్యులకు పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని కోరారు. దేవాలయానికి కాంపౌండ్ వాల్, ఎలాంటి అవసరం అయినా తమవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా చేస్తానని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత సుందరయ్య



**ప్రజాపక్షం/పాలకుర్తి:** దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం జిల్లా కమిటి సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్యలు అన్నారు. ఆదివారం మండలంలోని గూడూరు గ్రామంలో సుందరయ్య 39వ వర్ధంతిని పురస్కరించుకుని సీపీఎం ఆద్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి గిరిజనులు వృత్తిదారుల హక్కుల కోసం పోరాటాలు చేస్తూ దున్నేవాడికి భూమి కావాలనే నినాదంతో పోరాటాలు చేశారన్నారు. నేటి యువత సుందరయ్యను ఆదర్శంగా తీసుకుని పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సోమసత్యం, గూడూరు గ్రామశాఖ కార్యదర్శి బెల్లి సంపత్, నాయకులు భాస్కర్, సోమన్న, రాజు, మల్లేష్, కొమురయ్య, మల్లేష్, శ్రీను, కుమార్, మైబమ్మ, పాల్గొన్నారు.

## అపూర్వం... ఆత్మీయం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకే చోట చదువుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాలలో కొనసాగుతున్నారు. మండలంలోని శ్రీనిధి గార్డెన్‌లో కట్కూర్ జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల 200607 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం 18 ఏళ్ల నాటి తర్వాత అందరు ఒకే వేదికపై కలిసి తమ ఆత్మీయతను చాటుకున్నారు. విద్య నేర్పిన గురువులు సువర్ణ, రాములు, వెంకటయ్య, బాల గంగాధర్, షరీఫ్, శర్మ, అనిత, తదితర గురువులను గుర్తు చేసుకున్నారు.అందరు కలిసి సామూహిక వన భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కార్యనిర్వాహకులు కోనేటి నరేష్, టి రాజు, బాలరాజు, రవి, కమలాకర్, పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**ప్రజాపక్షం/పర్వతగిరి:** గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య అన్నారు. ఆదివారం పర్వతగిరి నకిరేకంటి రాంచందర్ అధ్యక్షతన గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ.. ఎన్ని ప్రభుత్వాలు మారినా గ్రామపంచాయతీ ఉద్యోగులకు భద్రత లేదని అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, చట్టబద్ధమైన సౌకర్యాలు లేవని, గత ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ విధానంతో తీవ్ర పని ఒత్తిడి పెంచిందన్నారు. పనులు చేయించుకుంది తప్పా వేతనాలు చెల్లింపులో అలసత్వం ప్రకటించిందన్నారు. జీవో నెంబరు 60 ప్రకారం జీతాలు పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబరు 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేయాలన్నారు. కారోబార్లను బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా ఇవ్వాలన్నారు. ఆదివారం, పండుగ సెలవులు అమలుచేయాలన్నారు. 8 గంటల పని గంటల విధానాన్ని కొనసాగించాలన్నారు. అనంతరరం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి మాదాసి యాకోబు, జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు గోపి, మండల ప్రధాన కార్యదర్శి చిదురి రజిని బాబు, ఉపాధ్యక్షుడు వడ్డె కుమారస్వామి, ఈదుల వెంకన్న, సహాయ కార్యదర్శి మంద రాము, మహేందర్, వెంకన్న, సోములు, ఎల్లమ్మ, కొమురమ్మ, రంగమ్మ, కనకయ్య,



సామ్య, యాకయ్య, వెంకన్న, మహేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 199899 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనగా చిన్ననాటి చిలిపి పనులను విద్యార్థులు ఉపాధ్యాయులతో గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను మర్చిపోకుండా ముందుకుసాగేందుకు వారు మంచి పునాధిరాళ్లు అని తెలిపారు. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల అడుగుజాడల్లో నడిచినపుడే సమాజంలో గొప్ప వ్యక్తులుగా గుర్తింపు తెచ్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లిఖార్జున్, చంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి (పీఈటీ) రాజకుమార్, జనార్ధన్, రమేష్, ఇంద్రసేనా రెడ్డి, విద్యార్థులు స్రవంతి, ఉమా, రమ, ఝాన్సిబాయి, మల్లీశ్వరి, సుధ, మమత, మంజుల, ముత్తయ్య, రాజు, ఏదునూరి శ్రీశైలం, వెంకటేష్, శ్రీశైలం, భాస్కర్, సత్యనారాయణ, వెంకటేష్, రమేష్, చంద్రయ్య, సత్యనారాయణ, మల్లేశం, విజయ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## పసరమండ్ల దుర్గామాత ఆలయంలో ప్రశాంత్‌రెడ్డి పూజలు

**ప్రజాపక్షం/జనగామ రూరల్ :** జనగామ మండలంలోని పసరమండ్ల గ్రామంతో దుర్గామాత ఉత్సవాలు జరగగా ఆలయంలో కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో దుర్గామాతకు పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పిల్లా పాప, పాడి పంటలతో మంచి జీవనం కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్‌రెడ్డికి స్వాగతం పలికారు.



## గాయపడ్డ కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి..



**ప్రజాపక్షం/రామాయంపేట:** ఎంఎస్ఎన్ కంపెనీలో గాయపడ్డ కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలని సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గత కొద్ది రోజుల క్రితం ఎంఎస్ఎన్ కంపెనీలో విది నిర్వహణలో గాయపడ్డ జాన్సీలింగాపూర్ గ్రామానికి చెందిన సంజీవరెడ్డిని ఆయన ఆదివారం పరమార్శించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు భద్రత కల్పించడంలో యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. గాయపడ్డ కార్మికులకు చికిత్సలు అందించలేదని ఆరోపించారు. పూర్తిస్థాయి చికిత్సలు చేసేవరకు కంపెనీ బాద్యత వహించాలన్నారు. ఎంఎస్ఎన్‌లో పనిచేస్తున్న సుమారు 6వందల మంది కార్మికులకు ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ప్రతి ఒక్కరికి కల్పించాలని లేని యెడల కంపెనీ ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట మెదక్ జిల్లా సిఐటియు నాయకురాలు బాలమణి ఉన్నారు.

## ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదగాలి

**ప్రజాపక్షం/మల్హర్:** అక్షరాన్ని ఆయుధంగా మలుచుకొని ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదువుతూ ఒక శాస్త్రవేత్తగా, ఒక అంబేద్కర్‌గా ఎదగాలని అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 542 రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆకాంక్షించారు. ఆదివారం ఏవైయు కాళేశ్వరం జోనల్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ ఆధ్వర్యంలో మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యదితులుగా జాతీయ అధ్యక్షురాలుగా వేముల జ్యోతి, కార్యవర్గ సభ్యుడు బండి రాజయ్య హాజరై విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు.



ఈ సందర్భంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన చింతల తేజోరాం, చాందిని, స్ఫూర్తి, అమూల్య, నక్షత్ర, సాగర్ లకు శాలువాలతో ఘనంగా సన్మానించి, రమాబాయి జీవిత చరిత్ర గ్రంథాలను, గోల్డ్ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అనుబంధ సంఘాల నాయకులు రావుల మొగిలి, కొండ రాజమ్మ, కొండ్ర సారయ్య, కేశారపు సురేందర్, కొండూరి మమత, రణదీర్ రావు, రాజ్ కుమార్, రాకెష్, రాజమ్మ పాల్గొన్నారు.

## ఇన్సెంటివ్ డబ్బులను వెంటనే విడుదల చేయాలి..



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** ప్రభుత్వం పట్టు రైతులకు ఇచ్చిన ప్రోత్సహకాన్ని మార్కెట్లో పట్టు గూళ్ళు అమ్మిన వెంటనే చెల్లించాలని ఇన్సెంటివ్ సైతం రేతుల ఖాతాల్లో జమ చేయాలని పట్టు రైతుల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దోళ్ళ ఐలయ్య,ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టు గూళ్ళు మార్కెట్లో అమ్మకంలో అవకతవకలు జరుగకుండా పారదర్శకంగా కొనుగోళ్ళు జరిగేల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.విక్రయ కేంద్రాల్లో కనీస వసతులు లేవని మౌళిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

మందులు, ఇతర సామాగ్రిని 90 శాతం సబ్సిడితో ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతుల సహకార సంఘం కోశాధికారి రాగుల రాజు, జిల్లా కమిటీ సభ్యులు నర్సింహులు, రేగుల దేవయ్య, సంతోస్ పాల్గొన్నారు.

## సుందరయ్య జీవితం స్ఫూర్తిదాయకం

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి ఒక్కరు కూడా వారి నుండి నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. సుందరయ్య జీవితం నుండి స్ఫూర్తిని పొంది మన దైనందిన జీవితంలో ముందుకు నడవాల్సిందిగా కోరారు. ఈకార్యక్రమంలోఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్, స్థానిక నాయకులు కార్యకర్తలు కిరణ్, శ్రీను, కుమారస్వామి, విజయ్, మోషేకి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**సిఐటియూ ఆధ్వర్యంలో...**

వరంగల్ కరీమాబాద్‌లోని సిఐటియూ ఏరియా కమిటి ఆధ్వర్యంలో ఎస్‌బిఐ బ్యాంక్ వద్ద కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి సిఐటియూ జెండాను సిఐటియూ రాష్ట్ర నాయకులు కాసు మాధవి ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాధవి మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య నిజాయితీకి మారుపేరుగా ఉద్యమించే మహానాయకుల్లో ఒకరని కొనియాడారు. 1913లో నెల్లూరు జిల్లా అలగానిపాడులో జన్మించారన్నారు. 1985లో వారు అనారోగ్యంతో మరణించారన్నారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొని జైలు కెళ్లిన చరిత్ర ఉందని, కమ్యూనిస్టు పార్టీలో చేరి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నైజాం సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాడారన్నారు. ప్రజాసేవకు నిమగ్నుడై పేదల కోసం పిల్లలు పట్టకుండా కుటుంబ నియంత్రణ చేసుకోని ఆస్తినంతా పేదలకు పంపిణీచేశారన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఎండి జూబేదా మాస్, ఎదగాని లక్ష్మి రాఘవరెడ్డి, రవీందర, రతన్‌గౌడ్, ఇస్మాయిల్, యాకుబ్‌పాష, పెంటయ్య, రంజాన్, యాదగిరి, రామస్వామి, మహేష్, హుస్సేన్, రాజమౌళి, తణుకు ప్రభాకర్, సదానందం, కిరణ్, మురళీ, పాల్గొన్నారు.